ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.04.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** భారతీయ జనతా పార్టీ నిర్మాణం వెనుక కార్యకర్తల అసమానమైన కృషి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా చెప్పారు,

**2.** లోక్ సభ ఎన్నికల మొదటి విడతకు ప్రచారం ఉధృతంగా సాగుతోంది.

3. తెలంగాణా, ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో ఈ ఉదయం జరిగిన ఎనకౌంటర్ లో సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ముగ్గురు నక్సలైట్ లు మరణించారు,

4. IPL cricket లో ఈరోజు రాత్రి జైపూర్ లో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు, బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్టుతో తలపడుతుంది.

--------

**FUR. REV. BJP FOUNDATION DAY - PM, HM**: భారతీయ జనతా పార్టీ నిర్మాణం వెనుక కార్యకర్తల అసమానమైన కృషి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్టీ 44వ స్థాపక దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆయన పార్టీ కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియాలో ఒక సందేశమిస్తూ నరేంద్ర మోదీ పార్టీ కార్యకర్తల శ్రమ, సంఘర్షణ, త్యాగాల కారణంగా గత నాలుగు దశబ్దాలుగా పార్టీ అత్యున్నత స్థాయికి చేరుకుందని చెప్పారు. ఎన్డీఏలో అంతర్భాగంగా ఉండడం అనేది పార్టీకి ఎంతో గర్వం కలిగించే విషయమని, తమ మిత్రపక్షాలతో మైత్రిని, భాగస్వామ్యాన్ని ఎంతో విలువైనదిగా పరిగణిస్తుందని నరేంద్ర మోదీ చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద

రాజకీయ పార్టీగా బిజెపిని నిలబెట్టడం వెనుక ఘనత పార్టీ కార్యకర్తలదేనని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ విస్తరణ చేసిన పార్టీ సీనియర్ నాయకులకు జేపీ నడ్డా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దివంగత నాయకులకు నివాళులర్పించారు.

**REV. PM RAJASTHAN CAMPAIGNING**: దేశంలో వివిధ ప్రాంతాల్లో లోక్ సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోది పార్టీ అభ్యర్ధికి మద్దతుగా నిన్న రాజస్తాన్ లోని చురు ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్, మాజీ ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ తదితరులు పాల్గొంటారు. కాగా ప్రధానమంత్రి ఈరోజు పుష్కర్ సందర్శిస్తారు. నగౌ, అజ్మీర్ లోక్ సభ స్థానాలలో పోటీ చేసే బిజెపి అభ్యర్థుల గెలుపుకోసం ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. నరేంద్రమోదీ ఈ ఉదయం ఉత్తరప్రదేశ్ లోని స్కాలంపూర్ లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అలాగే ఈరోజు మధ్యాహ్నం ఆయన రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఎన్నికల సభలో ప్రసంగిస్తారు. ఈ సాయంత్రం నరేంద్రమోదీ ఘజియాబాద్ లో రోడ్ షో లో పాల్గొంటారు. మరోవైపు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీ, జైపూర్ లో ఈరోజు భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. తమ పార్టీ మ్యానిఫెస్టోపై వారు ప్రజలకు వివరించనున్నారు. ఈ బహిరంగ సభ విజయవంతం కావడానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా ఈరోజు తిరువనంతపురం సందర్శించి, ఎన్.డి.ఏ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఆయన నెయ్యాటింకరలో జరిగే రోడ్ షోలో పాల్గొని, ప్రసంగిస్తారు.

**CONG LIST**: *కాంగ్రెస్ పార్టీ ఈరోజు మరో ఆరుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఉత్తర గోవా నియోజకవర్గం నుంచి* Ramakant Khalap, దక్షిణ గోవా నుంచి Capt Viriato Fernandes పోటీ చేస్తారు. Satyapal Singh Sikarwar మధ్యప్రదేశ్ లోని Morena నుంచి ప్రవీణ్ పాతల్ గ్వాలియర్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ ఈ

సాయంత్రం తుక్కుగూడ నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతోంది. జనజాతర పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. ఈ సభ నుంచే ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల ఆ పార్టీ మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేస్తారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఏఐసీసీ రూపొందించిన మ్యానిఫెస్టోలో 'పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారెంటీ' పేరుతో ఐదు రకాల ప్రధాన హామీలు ఇస్తున్నట్లు రాష్ట్ర పీసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వందరోజుల పాలన విజయాలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలపై సభలో పార్టీ ప్రకటిస్తుందని తెలియజేసింది.

**TELANGANA – ENCOUNTER**: తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో నిషిద్ధ సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు నక్సలైట్లు మరణించారు. చత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఈ ఉదయం భద్రత దళాలతో ఎదురు కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణలోని ములుగు జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద పూజారి కంకర్ అటవీ ప్రాంతంలో ఈ ఉదయం ఈ ఎదురు కాల్పులు జరిగాయి. తెలంగాణలో నక్సలైట్ వ్యతిరేక దళమైన గ్రేహౌండ్స్ సిబ్బంది అటవీ ప్రాంతంలో గాలింపు జరుపుతుండగా నక్సలైట్ల కదలికలను గమనించారు. సమాచారం అందుకున్న సైన్యం ఈ గాలింపు జరుపుతున్నప్పుడు ఎదురు కాల్పులు జరగడంతో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. మృతుల్లో ఒకరు సంతోష్ అలియాస్ సాగర్ డివిసీఎం కమాండర్ అని తెలుస్తోంది. ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంకుశ పూర్ గ్రామానికి చెందిన వాడని పోలీస్ వర్గాలు తెలియచేశాయి.

**J&K – TERRORISTS**: జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో ఉత్తర కాశ్మీర్ లో వాస్తవాధిన రేఖ గుండా మనదేశంలోకి చొరబాటు యత్నాన్ని భద్రత దళాలు నిన్న భంగపరచాయి. ఉత్తర కాశ్మీర్ లో బారాముల్లా జిల్లాలో ఊడీ సెక్టర్లో ఈ ఎన్ కౌంటర్ జరగగా ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ఈ విషయం తెలియజేస్తూ ఉగ్రవాదులు భారత భూభాగం

పైకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండగా సైన్యం అడ్డుకొనడంతో ఉగ్రవాదులు కాల్పులు జరిపారని సైన్యం బదులు కాల్పులు జరపడంతో ఇద్దరు చొరబాటుదారులు మరణించారని తెలుస్తోంది. అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు జరపడంతో అనేక ఆయుధాలు గ్రానైడ్లు మందుకుంట సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు వద్ద దళాలు అప్రమత్తంగా ఉన్నాయని వారు చురుకుగా స్పందించడంతో చొరబాటును భంగపరచ గలిగామని చినారు కోర్ అధికారి తెలియజేశారు. లోక్సభ ఎన్నికల సందర్భంగా కూడా సరిహద్దుల వద్ద పూర్తి అప్రమత్తత పాటిస్తున్నారు. దేశంలో ముఖ్యమైన కార్యక్రమాలు ఘట్టాలు సందర్భాలు జరిగేటప్పుడు సరిహద్దు గుండా చొరబాటు ప్రయత్నాలు జరగడం సాధారణమైన అని చెప్పారు.

**INDIA MALDIVES EXPORT**: విశిష్ట ద్వైపాక్షిక యంత్రాంగం కింద 2024-2025 సంవత్సరానికి గాను మాల్దీవులకు అత్యవసర సరుకుల పరిమిత అత్యధిక ఎగుమతులను మన దేశం ఆమోదించింది. మాల్దీవుల ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కొన్ని రకాల నిత్యావసర సరుకుల పరిమాణాన్ని ఎగుమతి చేసేందుకు భారత్ అనుమతి ఇచ్చిందని మాల్దీవులలోని భారతీయ హై కమీషన్ తెలిపింది. 1981 నుంచి ఇంత పెద్ద పరిమాణంలో ఎన్నడూ భారత్ నుంచి ఎగుమతులు జరగలేదు. మాల్దీవులలో నిర్మాణ రంగ పరిశ్రమను బలోపేతం చేసి ప్రోత్సహించేందుకు నది ఇసుక, రాళ్ళు మరికొన్ని ముఖ్యమైన వస్తువులను 25 శాతం పెంచి 10 లక్షల టన్నుల వరకు ఎగుమతి చేయనున్నారు.

**RBI-CBDC**: దేశంలో ప్రస్తుతం 50 లక్షల మంది సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ – సిబిడిసి ని ఉపయోగిస్తున్నారని  రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. వీరిలో 46 లక్షల మంది రిటైల్ కస్టమర్లు కాగా, 4 లక్షల మంది వ్యాపారస్థులు. మొత్తం మీద సిబిడిసి వేదిక పై 2 కోట్ల 20 లక్షల లావాదేవీలు జరిగాయని ఆర్ బి ఐ పేర్కొంది. సిబిడిసి పని చేసే విధానంపై ఆఫ్ లైన్ లో అధ్యయనం జరుగుతోందని ఆర్బీఐ గవర్నర్ టి. రబిశంకర్ తెలిపారు. ప్రయోగ ప్రాతిపదికన నిన్న సిబిడిసి కార్యక్రమం మొదలైంది. దీనికింద సిబిడిసి రూపంలో కొంత మొత్తాన్ని రైతుకు

బదిలీ చేశారు. ఆయన ఆ సొమ్మును వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తుల కొనుగోలుకు మాత్రమే ఉపయోగించవలసి ఉంటుంది.

**REV:US ALERT**: రానున్న వారం రోజుల్లో ఇరాన్ తమ వ్యవస్థలపై దాడి జరగవచ్చునని సమాచారం అందడంతో అమెరికా అప్రమత్తమైంది. పశ్చిమాసియా ఇరాన్ ప్రాంతంలో ఇజ్రాయిల్ లేదా అమెరికాకు చెందిన సముదాయాలు వ్యవస్థలపై దాడి జరగవచ్చునని తమకు గూడ చర్య సమాచారం అందిందని అమెరికా అధికారులు తెలియజేశారు. సిరియాలో ఇరాన్ రాయబార కార్యాలయం పై ఇజ్రాయిల్ జరిపినందుకు బదులుగా ఇరాన్ దాడికి పాల్పడుతుందని అంచనా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. ఈ దాడిలో ఇరాన్ కు చెందిన కమాండర్ ఒకరు మరణించారు.

**REV.NT.IPL CRICKET**: హైదరాబాద్ లో గత రాత్రి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు – చెన్నయ్ సూపర్ కింగ్స్ జట్టును 6 వికెట్ల తేడాతో ఓడించింది. 166 పరుగుల విజయ లక్ష్య ఛేదనలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 11 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. కాగా ఈరోజు రాత్రి జైపూర్ లో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు, బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్టుతో తలపడుతుంది.

**HOCKEY-IND-AUS**: భారత ఆస్ట్రేలియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల హాకీ సిరీస్ పెర్త్ లో ప్రారంభమవుతుంది హర్మాన్ ప్రీత్ సింగ్ భారత జట్టుకు నేతృత్వం వహిస్తారు. పెర్త్ హాకీ స్టేడియంలో భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండు గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. 2013 సంవత్సరం నుంచి భారత ఆస్ట్రేలియా హాకీ జట్లు 43 సార్లు తలపడగా ఆస్ట్రేలియా 28 మ్యాచ్ లు గెలుచుకుంది. భారత్ కేవలం ఎనిమిది మ్యాచ్ లలో విజయం సాధించింది. ఏడు మ్యాచ్ లు డ్రాగా ముగిసాయి. 2024 పారిస్ ఒలింపిక్స్ కు భారత ఆస్ట్రేలియా రెండు జట్లు ఒకటే పూల్ లో ఉన్న కారణంగా ఈ సీరీస్ జరుగుతుంది.

**REV. HOCKEY-IND-AUS**

In Hockey, Harmanpreet Singh-led Indian team will begin its five-match series against Australia in Perth from today. Today's match will start at 2 P.M. (IST) at the Perth Hockey Stadium. The hosts are led by Aran Zalewski. Since 2013, the two teams have met 43 times, with Australia winning 28 matches and India winning just eight while seven ended without a result. The series is **significant** because India and Australia are placed in the same pool for Paris 2024.

**REV.NT.IPL CRICKET**

In IPL Cricket, Sunrisers Hyderabad defeated Chennai Super Kings by 6 wickets at Rajiv Gandhi International Stadium in Hyderabad tonight. Chasing 166 for victory, Sunrisers Hyderabad reached the target with 6 wickets in hand and 11 balls to spare. Earlier, put into bat, Chennai Super Kings scored 165 runs for five wickets in stipulated 20 overs. Abhishek Sharma scored dazzling 37 off just 12 balls while Aiden Markram contributed 50 off 36 for Hyderabad. Shivam Dube scored highest 45 off 24 for Chennai. Abhishek Sharma was adjudged player of the match. Tomorrow, Rajasthan Royals will take on Royal Challengers Bangalore in Jaipur at 7.30 PM.

**RBI-CBDC**

Reserve Bank of India has said that currently around 50 lakh users in the country are using Central Bank Digital Currency (CBDC). Out of which 46 lakh are retail customers while 4 lakh are Merchants. On Cumulative basis 2.2 crore transactions have been completed on CBDC. RBI's Deputy Governor T. Rabi Shankar has said that testing of offline uses of CBDC is going on. On a pilot basis, programmability of CBDC has begun today. Under which a certain amount in the form of CBDC has been transferred to a farmer who can use it only for the purchasing of agriculture related products. He further said…

**INDIA MALDIVES EXPORT**

India has approved highest-ever export quotas for essential commodities to Maldives for 2024-25 under a unique bilateral mechanism. Indian High Commission in Maldives said in a release that upon the request of the Maldives Government, India has allowed

for export of certain quantities of essential commodities and the quotas have been revised upwards. The approved quantities are the highest since this arrangement came into effect in 1981. The quota for river sand and stone aggregates, crucial items for the booming construction industry in the Maldives, have been increased by 25 percent to 10 lakh tonnes. There has also been an increase of 5 percent in the quotas for eggs, potatoes, onions, sugar, rice, wheat flour and pulses. Last year as well, India continued export of rice, sugar and onions to the Maldives in spite of a worldwide ban on export of these items from India. The High Commission said that India remains strongly committed to supporting human centric development in the Maldives, as part of its 'Neighbourhood First' policy.

**REV. J&K - TERRORISTS**

In the Union Territory of Jammu and Kashmir, an infiltration bid by terrorists was successfully foiled along the Line of Control (LoC) in Uri Sector of Baramulla district yesterday in a joint operation led by the Indian Army.
According to Defence Spokesperson Srinagar, numerous inputs were earlier received from multiple Intelligence agencies regarding terrorist groups planning and intending to infiltrate across the Line of Control in the Uri Sector. Based on these inputs, the surveillance and counter-infiltration grid was reviewed and strengthened. The Spokesperson said in the wee hours yesterday, the Indian Army close to the Line of Control spotted a group of terrorists moving towards the Line of Control. He said the forces continuously tracked the hostile movement and established contact resulting in heavy exchange of fire. While the operation was under progress, intermittent fire was also drawn from Pakistan forward posts, in the vicinity of the Line of Control. The Defence Spokesperson said the operation resulted in the neutralisation of two terrorists and the recovery of Two AK Rifles, Three Magazines, Four Hand Grenades, Ammunition and other war-like stores. The Official said the infiltration bid by terrorists indicates desperation on the part of Pakistan to fuel unrest in the peaceful Kashmir Valley at a time when general elections have been scheduled and the democratic process is unfolding. He said this operation is a testimony to the synergy between various security and Intelligence agencies who are committed to ensuring peace and tranquillity in Kashmir.

**TELANGANA - ENCOUNTER**

Three Naxalites of the banned CPI (Maoist) party were killed in an alleged exchange of fire with security forces in a dense forest of Chhattisgarh’s Bijapur district bordering

Telangana this morning. According to a police official, the encounter took place in the Pujari Kanker forest along the interstate border in the Mulugi district of Telangana. A team of Greyhounds, Telangana's elite anti-Naxal force noticed the Naxalites while combing the forest area after receiving the discreet information. The alleged encounter between them resulted in the death of three Naxalites. The Greyhounds police recovered one AK 47, one LMG and a 12-bore gun. One of the deceased Santosh alias Sagar was the DVCM commandar, and hailed from Ankushapur village of Jayshankar Bhupalpalli district, said police sources.

**VP-UTTARAKHAND**

In Uttarakhand, Vice President Jagdeep Dhankhar addressed the valedictory ceremony of IAS Officer Trainees (2023 batch) at the Lal Bahadur Shastri National Academy of Administration in Mussoorie today. Addressing the function, he urged the trainee officers to imbibe excellence, integrity and commitment towards public service which are indispensable in shaping the destiny of the nation. Speaking on the Citizenship Amendment Act, Mr. Dhankhar said that this law does not deprive a person of his citizenship but it provides assistance to the persecuted religious minorities of neighboring countries. He further stated that this law is not an invitation for influx.

**FUR. REV. RAJASTHAN - PM RALLY**

Prime Minister and senior BJP leader Narendra Modi will address an election rally in Pushkar in Ajmer district of Rajasthan this afternoon. This rally is being organised in support of the BJP candidates of Ajmer and Pushkar. This is the third public meeting of Mr Modi for the Lok Sabha elections in the State. On the other hand, Congress is holding a big public meeting today in Jaipur regarding its manifesto 'Nyay Patra'. Congress National President Mallikarjun Kharge and senior party leaders Sonia Gandhi and Priyanka Gandhi have reached Jaipur to address this rally. Many other Senior leaders of congress including Sukhjinder Singh Randhava, Ashok Gehlot, Pramod Tiwari also participating in this public meeting.

**DAY BJP FOUNDATION DAY - PM, HM**

Senior BJP leader and Prime Minister Narendra Modi **along with other senior BJP leaders Amit Shah and BJP President Jagat Prakash Nadda wished their Party workers on BJP's 45th Foundation Day**. In a social media post today, Mr Modi thanked them for their hardwork, struggles and sacrifices for building the party over the

years. He added that the party is proud to be an integral part of the NDA and cherishes its partnership with its allies. Meanwhile, Mr Shah also thanked the party workers for making BJP the biggest political party in the world. Mr Nadda paid respects to the senior party leaders for expanding the party nationwide.